


* రచన : ‘‘ఉగ్రజీ’’ *

గుళ్ళో ఘంటలు ఠంగ్ ఠంగ్ మంటున్నాయి. చెవులు చిల్లులు పడుతున్నయి. ఘంటారాంకారాలికి పరిమితి లేకుండా వుంది.

అనేకమంది ప్రజలువస్తున్నారు. పోతున్నారు. కోటీశ్వరులు, లక్షాధికారులు, సామాన్యులు, అసామాన్యులు.

వింత వింత కండువాలతో, ఖరీదైన బట్టలతో, జేబుల్లో డబ్బులతో, కలుకుతూ వున్నారు.

అక్కడ పురుషులూ, స్త్రీలూ అన్న వివక్షత లేదు. భక్తికోసంవచ్చిన వాళ్లు కొందరు, మ్రొక్కులు చెల్లించుకోడం వచ్చినవాళ్లు కొందరు, ప్రసాదాలకోసం వచ్చినవాళ్లు కొందరు ఇలాగనేకరకాలతో కూడుకొని వుందాగుడి.

పైన బిచ్చగాళ్ళ సమూహం వుంది. మాసినబట్టలు, చినిగినబట్టలు, చినిగిపేలికలైన బట్టలు.

లోపల రూపాయలు చిల్లులు పడుతున్నయి.

పైన బిచ్చగాళ్ళలో ఆకలి ఖంగుమంటున్నది. ప్రేవులునుసి అవుతున్నయి ఆకలిఆర్భాటం అపరిమితంగా వుంటున్నది.

‘‘బాబయ్యా! ఒక్కకాని’’

వినిపించుకోకుండా వెళ్ళిపోతున్నాడు.

‘‘నలుగురు పిల్లలండి’’

వినిపించుకునే వెళ్ళిపోయినాడు.

‘‘రాత్రినుంచి తిండిలేదండి’’

ఆ పెద్దమనిషి ఆగాడు. కోటుజేబులోకి చేతిని పోనిచ్చి చిన్నట్రంకుపెట్టిలాంటి పర్సును పైకితీశాడు. అందులో నోట్లూ అవీ చాలావున్నయి. బిచ్చగాడి మొగం వికసించింది. పెద్దమనిషీ నోట్లూ అవీ లెక్కపెట్టుకుని ‘‘అబ్బే! చిల్లరలేదురా’’ సాగిపోతున్నాడు.

‘‘బాబూ! ఆకలి కాగలేకుండావున్నామండి!’’

‘‘ఈసారిస్తానులే’’

బిచ్చగాడి కాశలంతరిస్తున్నయి. భార్య లోలోపలనే యేడుస్తోంది. పిల్లలుమాత్రం పైకే యేడుస్తున్నారు.

ఆభార్యా భర్తలిద్దరూ తమపిల్లల్ని సముదాయిస్తున్నారు. అయినా ఏంలాభం?

• • •

పిల్లాడి పరీక్షప్యాసైతే పరమేశ్వరుడికి పది కొబ్బరికాయలు—

అమ్మాయికి పెళ్ళయితే తిరుపతి వెంకన్నకి జుత్తు—

ఎందుకీ మ్రొక్కులు?

దేవుడు బీదవాడా?

దేవుడికి మనండబ్బెందు కివ్వడం?

దేవుడికి డబ్బిచ్చినంత మాత్రాన మనం చెప్పినట్లు దేవుడు చేస్తాడా?

దేవుడు లంచగొండా?

ఆ దేవుడికిచ్చేదాంట్లో పదోవంతు ముష్టివాడికియ్యి! అతనెంత సంతోషిస్తాడు!

తోటి మానవుడు, ఆకలిచే దహించుకు పోతున్నవాడు, నిర్భాగ్యుడు—

వాడికిస్తేనే నీకుపుణ్యం పురుషార్థం.

దేవుణ్ణిప్రార్థించు, భజించు, కొలుచు. అంతేగాని మనందేవుడికి డబ్బివ్వడమేంటి?

పేదలసేవే మాధవసేవ!

అప్పుడే నువ్వు మానవుడవు. అప్పుడే నువ్వు పుణ్యపురుషుడివి, అప్పుడే నీజీవితం చరితార్థం.

---

"ఏం—సుశీలా! ఎలా గడుపుతున్నావ్ నీ సంసారాన్ని?"

"ఏం చెప్పను చెల్లీ—ఇదుగో చూస్తున్నావుగా?"

"ఏమో నే సుశీ! మీ ఆయనతో గట్టిగా చెప్పిఆయినా ఏడాదికొక కాన్పులను తగ్గించుకుందూ?"

కృష్ణవేణి, బెజవాడ


# ఉదయం ఆయాసం

దేహములోని శక్తి అధికముగా వ్యయమౌటవల్లనే నిస్సత్తువ యేర్పడుతుంది. అధికముగా వ్యయమయ్యే యీ జీవశక్తిని తిరుగా సమకూర్చుకొనుటకు సకాలములో శ్రద్ధవహింపకపోతే, మీ దేహము దారుణమైన బలహీనతకు యెరయౌతుంది. కనుక వెంటనే జీవామృతముద్వారాఅధికశక్తిని సమకూర్చుకోవలెను. జీవామృతములోని ప్రతియొక్క బిందువు పుష్టిదాయకమైనది; చైతన్యదాయకమైనది. అంతేగాక ఆరోగ్య బలములను ప్రసాదించును. ఏబది సంవత్సరములుగ ప్రసిద్ధిగన్న భారతీయ టానిక్కు జీవామృతము అని సర్వదా జ్ఞాపకముంచుకొనుడు.



ఇంతటి దారుణమైన నీరసాన్ని కూడా నిర్మూలించగల ఉత్తమ రసాయనం.

జీవామృతము

(అన్ని మందుల షాపులలోను దొరకును)

ఆయుర్వేదాశ్రమము లిమిటెడ్,

79, గోపతి నారాయణచెట్టి రోడ్,

త్యాగరాయనగర్, మద్రాసు.